
## నకిరేకల్‌లో వైభవంగా శ్రీ స్వయంభు కాళికామాత బోనాలు



6

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 3-8-2026 | www.prajajyothinews.com | పేజీలు : 8


# సాగుకు కూలీల కొరత



**నల్గొండ, ఆగస్టు 2**


వరి నాట్లు వేయడంలో ఎదురవుతున్న కూలీల సమస్యలు అదిగమించేందుకు అన్నదాతలు పొరుగు రాష్ట్రాల కూలీలపై ఆధారపడుతున్నారు. సీజన్‌లో నాట్లు వేయడానికి కూలీలు లభించకపోవడం, దొరికిన కూలీల ధరలు ఎక్కువగా ఉండడం, అర్ధాంతరంగా పనులు వదిలి ఎక్కువ కూలీలు డిమాండ్ చేస్తుండడం తదితర సమస్యలను ఎదుర్కొంటున్న రైతులు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న కూలీలకు పనులను అప్పగిస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కూలీలు జిల్లాకు వలస బాట పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత వానాకాలం సీజన్‌లో సుమారు 2.70 లక్షల ఎకరాలల్లో వరి సాగు చేస్తారన్న అంచనాలున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ కూలీల రాకతో వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే సుమారు సగానికి పైగా వరి నాట్లు పూర్తయినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. అధిక మొత్తంలో వరి పండిస్తుండడంతో నాట్లు వేయడానికి కూలీల సమస్య ఎదురవుతోంది. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో కూలీల సమస్య మరింత పెరగడంతో పొరుగు రాష్ట్రాల నుంచి జగిత్యాల జిల్లాకు రప్పించి నాట్లు వేసే పనులను అప్పగిస్తున్నారు.

### నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**-కంచనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానినియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం**

**-ఎస్ఎల్బీసీ పూర్తితో జిల్లాకు సాగునీటి వెలుగుప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చాను..మంత్రి**



**నల్లగొండ రూరల్ ఆగస్టు 2,(ప్రజాజ్యోతి):** నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

మిగతా 4లో...

## స్కూటీని ఢీకొట్టిన కంటైనర్...

### భార్య మృతి, భర్త కు తీవ్ర గాయాలు

**బంధువులు, గ్రామస్తుల ఆందోళన**

**- కుటుంబ సభ్యులను**

**పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

5



## స్నేహితుల దినోత్సవం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శుభాకాంక్షలు



**నల్గొండ .ఆగస్టు 2 ..(ప్రజా జ్యోతి):**
నల్లగొండ: స్నేహితుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహబంధం, పరస్పర ఆత్మీయతపై వారు మాట్లాడుకున్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాగులవంచ లింగారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ యూత్ అధ్యక్షునిగా బండపల్లి చందు




**నూతనకల్.. ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):**
మండల కేంద్రానికి చెందిన శ్రీ గణేష్ యూత్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు కమిటీ అధ్యక్షునిగా బండపల్లి చందు ఉపాధ్యక్షులుగా నెల్లుట్ల మహేష్ ఉప్పుల మురళి ప్రధాన కార్యదర్శిగా బత్తిని మురళి కార్యదర్శిగా వీరమల్ల భాను కోశాధికారిగా కలం చర్ల సంతోష్ తాళ్లపల్లి మహేష్ వర్కింగ్ ప్రెసిడెంట్గా బండి మహేష్ బూడిద శ్రీకాంత్ బండపల్లి మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నుకోబడిన చందు మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు కమిటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోస్కొండలో ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):**
మండలంలోని గోస్కొండ గ్రామంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు సామ మోహన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దోసపాటి రవి, ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, మండల నాయకులు చేగురు ప్రభాకర్, పడాల సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న గాజుల సుకన్య శ్రీనివాస్

**నకిరేకల్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి :**
నకిరేకల్ పట్టణంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ స్వయంభు కాళికామాత 14వ ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, నకిరేకల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పాడిపంటలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు గాజుల సుకన్య శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గ ర్రె మురళీమోహన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.నకిరేకల్ పట్టణంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ స్వయంభు కాళికామాత 14వ ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, నకిరేకల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గాజుల



సుకన్య శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పాడిపంటలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కూడా ప్రార్థించినట్లు గాజుల సుకన్య శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గర్రె మురళీమోహన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ ఇండియా నినాదంతో ఈనెల 10న జరిగే ' జైల్ భరో ' ను విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే జూలకంటి**

**మిర్యాలగూడ, ఆగస్టు02, ( ప్రజాజ్యోతి ):**
స్వాతంత్రోద్యమ కాలంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేటి కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంభిస్తున్న విధానాలపై నిరసిస్తూ ఈనెల 10న, చేపట్టే 'జైల్ భరో 'కార్యక్రమా న్ని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. ఆదివారం మండలం లోని తుంగపాడు గ్రామంలో నవంబర్లో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా రైతులను కలిసి మహా సభలకు కావలసిన విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన తెలంగాణలోని నల్లగొండ జిల్లాకు ప్రత్యేకస్థానం ఉందని ఆస్ఫూర్తితో పాలకుల విధానాలపై ఎప్పటిక ప్పుడు సిపిఎం రాజీలేని పోరాటాలు చేస్తుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దివాలా కోరు విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తిగానిర్వీర్యమైనాయని అదే విధంగా రైతు చేతిలోని భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగాఉద్యమాలు చేయాల్సిన అవ సరం ఉందన్నారు . ఆరు కాలాలు కష్టించి పండించిన రైతు ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుండాజరుగుతున్న అన్యాయాన్ని పాలకులు పట్టించు కోవడంలేదని విమర్శించారు. పైగా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ మీటర్లను బిగించి రైతులు కరెంటుబిల్లు చెల్లించేలా దుర్మార్గమైన ఆలోచన



చేస్తున్నారని ఆయన తెలిపారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయనిసామాన్య మధ్యతరగతి ప్రజలు దుర్భర జీవనం గడిపే స్థితి నెలకొన్నదని వారు వాపోయారు. దేశవ్యాప్తంగా రైతులు పడుతున్న కష్టాలను సమీక్షించి వాటి పరిష్కారానికిచేపట్టాల్సిన ఉద్యమాలను నవంబర్ 19 నుండి నల్లగొండలోజరిగే జాతీయ రైతు సంఘం మహాసభలు చర్చించ నున్నాయన్నారు. జాతీయస్థాయిలో జరిగే మహాసభలకు రైతులు వ్యాపారులు సామాన్య ప్రజలు మద్దతునిచ్చి జయప్రదం చేయడానికి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, సభ్యులు రమేష్ ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణానికి యువత ముందుకు రావాలి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఆర్మ్డ్ ఫోర్సెస్ ప్రిపరేటరీ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, భోంగీర్లో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విభాగాల ఆధ్వర్యంలో ఆదివారం "జెన్ జెడ్ అగైనెస్ట్ అడిక్షన్ – – నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్" ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్ను నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువతను మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజంలో అవగాహన కల్పించాలని ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి పి. వంశీధర్ రెడ్డి, ఎన్ఐసీ ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, ఎన్సీసీ ఏఎన్ఓలు, ఆర్మీ డ్రిల్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విభాగాలను కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, డైరెక్టర్ కల్నల్ రాజా దత్తా అభినందించారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**నూతనకల్.. ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో చదువుకున్న రోజులను స్మరించుకుంటూ ఉపాధ్యాయులతో ఆత్మీయంగా ముచ్చటించారు. స్నేహం జీవితంలో అమూల్యమైన సంపద అని, పాఠశాలలో ఏర్పడిన స్నేహబంధాలు జీవితాంతం కొనసాగాలని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.అనంతరం పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల మండల, గ్రామ కమిటీల ఎన్నిక



**చింతలపాలెం, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండల కేంద్రంలో జానపద కళాకారులు, పౌరాణిక కళాకారులు, భజన బృందాల ఆధ్వర్యంలో ఆదివారం మండల, గ్రామ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. జిల్లా కమిటీ అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చింతలపాలెం మండల కమిటీ అధ్యక్షుడిగా నెమ్మోజు గురుబ్రహ్మచారి, గౌరవ అధ్యక్షుడిగా మాధవరపు జయశంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రబోలు సోమిరెడ్డి, ఉపాధ్యక్షురాలిగా దోర్నల అంజమ్మ ఎన్నికయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రావుల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోరెడ్డి లింగమ్మ, సహాయ కార్యదర్శిగా నెమ్మోజు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా సోమవరపు వీరనరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ జానపద కళాకారులు సంఘటితంగా ఉంటూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అర్హులైన కళాకారులకు పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో జానపద కళాకారులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కళాకారుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని అన్నారు.

## హీరోస్ప్లెండర్ వాహనశీ స్వాధీనం 20 లీటర్ల సారా సీజ్




**పాలకవీడు, ఆగస్టు 2(ప్రజా జ్యోతి ):** హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో పాలకీడు మండలం శూన్యంపాడు తండా గ్రామ శివారు లో దామరచర్ల మండలం గణేష్ పాడు కు చెందిన బానావత్ మంచ్య అను వ్యక్తి తన హీరో స్పెండర్ వాహనం పై సారా ను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారి దివ్య ఆధ్వర్యం లో వాహనం ను సీజ్ చేసి 10 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది.ఇట్టి దాడులలో ఎస్ ఐ దివ్య ,సిబ్బంది సిద్ధి నాగరాజు సుధాకర్, లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ లో జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం ఏ ఐ వై ఎఫ్




**రామన్నపేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** ఈరోజు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రామన్నపేట 12వ మండల నిర్మాణ మహాసభ ఎర్ర రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా,రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్ల యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువతపై జరిగిన లాఠీచార్జి ప్రజాస్వామ్యం పై దాడి అని సమగ్ర విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కోరారు. విద్యా వైద్యం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 8, 9 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ యువజన ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా కల్లెం స్వామి,ఉపాధ్యక్షులు వినయ్ ,ప్రధాన కార్యదర్శిగా రచ్చ దయాకర్ సహాయ కార్యదర్శి కొత్త లింగస్వామి,కోశాధికారిగా ఊట్కూరి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది... ఈ నిర్మాణ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నయీం, జిల్లా కోశాధికారి సాయి, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి , పాండు , వీసం గాలయ్య, నాగరాజు, సంగిశెట్టి నవీన్, తదితరులు పాల్గొన్నారు..

# ఈవోపై పక్షపాత వైఖరి ఆరోపణలు

**- ప్రజా ప్రతినిధికి గౌరవమివ్వలేదని సర్పంచ్ నిరంజన్ గౌడ్ విమర్శలు**



**చౌటుప్పల్, ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో ఆలయ ఈవో పక్షపాతంగా వ్యవహరించారంటూ దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆలయ ఈవో రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను పక్కనబెట్టి అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సర్పంచ్ తన ప్రకటనలో ఆరోపించారు. గ్రామానికి మొదటి పౌరుడైన తనను ఉద్దేశపూర్వకంగా విస్మరించారని, కనీసం సమాచారం ఇవ్వకపోగా ఆహ్వాన పత్రికలోనూ పేరు ముద్రించలేదని పేర్కొన్నారు. ఏ ప్రాతిపదికన ప్రోటోకాల్‌ను పక్కనబెట్టి ఇతరులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారో ఈవో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపించి, ప్రోటోకాల్ ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని కోరారు.

# మరణానంతరం కూడా మరికొన్ని జీవితాలకు వెలుగునివ్వటం అభినందనీయం

**- ఇంపాక్ట్ డైమండ్ క్లబ్ ఐసిఐ అధ్యక్షుడు డైమండ్ శ్రీనివాస్**

**అవయవ దాత కుటుంబానికి ఘన సత్కారం**




**మిర్యాలగూడ,ఆగస్టు 02,( ప్రజాజ్యోతి) :** మనిషి చనిపోయిన తర్వాత కూడా మరికొన్ని జీవితాలకు వెలుగునివ్వటం అవయవ దానంతోనే సాధ్యమవుతుందని ఇంపాక్ట్ మిర్యాలగూడ డైమండ్ క్లబ్ ఐసిఐ అధ్యక్షుడు మాశెట్టి ( డైమండ్) శ్రీనివాస్ అన్నారు. జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా ఆదివారం గతంలో అవయవదానం ద్వారా అనేకమందికి జీవితాలకు వెలుగులు అందించిన అవయవ దాత తెలుసూరి అంజయ్య కుటుంబాన్ని డైమండ్ క్లబ్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కలిశారు.ఈ సందర్భంగాఅవయవదాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతా పూర్వకంగాఅభినందన పత్రాన్ని అందజేసి, వారి మహోన్నత సేవకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైమండ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవయవదానం ద్వారా ఒకవ్యక్తిమరణానంతరం కూడా అనేక మందికి కొత్త జీవితాన్ని అందించగలరన్నారు. అవయవదానం, నేత్ర దానం, మరణానంతరం కూడా జీవితాలను వెలిగించే మహాదాన మన్నారు.సమాజంలోని ప్రతి కుటుంబం అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సామ శ్రీనివాస్, మధు, కార్యదర్శి మంగతాయి, అవయవదాన సేవకులు, దాత కుటుంబ సభ్యులు కుమారుడు నాగేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాఘవేంద్ర

**– ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**

**- పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతా- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా**



**చౌటుప్పల్, ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా గుర్రం రాఘవేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన విభాగానికి చెందిన కార్యకర్తలు గుర్రం రాఘవేంద్రకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం రాఘవేంద్ర మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, అలాగే ప్రత్యేకంగా సహకరించిన మండల, గ్రామ స్థాయి నాయకులకు, కార్యకర్తలకుహృదయపూర్వకధన్యవాదాలుతెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తానని చెప్పారు. గ్రామంలో సీనియర్లు, యువకులు మరియు నాయకులు, కార్యకర్తలు అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని రాఘవేంద్ర పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**-కంచనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం**

**-ఎస్ఎల్బీసీ పూర్తితో జిల్లాకు సాగునీటి వెలుగుప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చాను..మంత్రి**

**నల్లగొండ రూరల్ ఆగస్టు 2,(ప్రజా జ్యోతి ):** నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... కంచనపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయడం తన లక్ష్యమని తెలిపారు ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేసి రెండు పంటలకు సాగునీరు అందించి జిల్లాను శస్యశ్యామలం చేస్తామని, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కంచనపల్లిలో రూ.3 కోట్ల వ్యయంతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని, రానున్న మూడు సంవత్సరాలు నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి సారిస్తానని



మంత్రి పేర్కొన్నారు. వారానికి రెండు రోజులు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ పేద కుటుంబానికి కష్టం వచ్చినా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజలు తనను ఈ స్థాయికి తీసుకువచ్చారని, వారి రుణాన్ని ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భావోద్వేగంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, పార్టీ నాయకులు జెకె రాజు మరియు సర్పంచులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేస్తూ.. పార్టీని మరింత బలోపేతం చేయాలి

**-గుండు నరేందర్ గౌడ్ సన్మాన సభలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**



**మిర్యాలగూడ, ఆగస్టు 02,( ప్రజాజ్యోతి ):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన సమిష్టిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. ఆదివారం పట్టణంలోని గౌడ సంఘం భవనంలో నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గుండు నరేందర్ గౌడ్ సన్మాన కార్యక్రమం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేయాలన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను మరింత విస్తృతం చేసి ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేసి కార్యకర్తలకు నాయకులకు నిత్యం అందుబాటులో ఉంటూ పని చేయాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గుండు నరేందర్ గౌడ్ తో పాటు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మొయిజ్ తదితరులను ఘనంగాసత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చిలుకూరి బాలకృష్ణ, గుడిపాటి నవీన్,గౌడ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు జాబితా లో నమోదయ్యేలా చూడాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి**

**సర్ ప్రక్రియను పరిశీలన**



**మిర్యాలగూడ, ఆగస్టు 02,( ప్రజాజ్యోతి ):** అర్హులైన ప్రతి ఒక్క ఓటరు సర్ ప్రక్రియలో నమోదయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి కోరారు. ఆదివారంమిర్యాలగూడ అసెంబ్లీనియోజకవర్గంలోని 1-టౌన్ పరిధిలోని 16వ, 2వ, 3వ, 14వ వార్డుల్లోకొనసాగుతున్న సర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించబడాలని అన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులుబాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సర్ ప్రక్రియనుసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్, మిర్యాలగూడ టౌన్ అధ్యక్షుడు బంటు గిరి , యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్ యాదవ్ , ప్రధాన కార్యదర్శులు కొంగర వెంకటరమణ,మూలా రాజిరెడ్డి,చిలుకూరు వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు బంటు సైదులు,రేపాల పురుషోత్తం రెడ్డి, ఏడ్ల రమేష్,అశోక్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజు, పెద్దబోయిన వెంకటరమణ,చిల్లంచర్ల అభి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మంద శివ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానాన్ని సవరించాలి ..మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు



**నల్గొండ ఆగస్టు 2,(ప్రజా జ్యోతి ):** జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో ఈనెల 8న నల్లగొండలోని గడియారం సెంటర్ వద్ద చేపట్టే మహా ధర్నా కు మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్ను దండుగా ఉంటూ కాంగ్రెస్ ను భుజాల మీద మోస్తూన్నా మాలలను రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను ఆశాస్త్రీయంగా వర్గీకరించి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న వర్గీకరణను రద్దు చేసి రోస్టర్ విధానాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాలలంతా సంఘటితమై ఎస్సీ వర్గీకరణ రద్దు చేసే అంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 8న నిర్వహించే మాలల మహాదారులకు జిల్లా నలుమూలల నుంచి మాలలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రాం ఇన్చార్జి కూన యాదయ్య, పట్టేటి రవి, గంగుల యాదయ్య, సంద నాగరాజు, నీరుడు నాగయ్య, వల్కి నితిన్, సంద సాయి,శివ, సామ ఇస్సాకు, తెలగమల్ల గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాళికామాతను దర్శించుకున్న నేతి విద్యాసాగర్, దైద రవీందర్



**నకిరేకల్ .ఆగస్టు 2. ప్రజా జ్యోతిః**
నకిరేకల్ పట్టణ కేంద్రంలోని శ్రీ స్వయంభూ కాళికామాత ఆలయంలో నిర్వహిస్తున్న 14వ ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి శాసనమండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, జటంగి వెంకటనర్సయ్య, కోట పుల్లయ్య, అరూరి వెంకటేశ్వర్లు, సకినాల రవికుమార్, ఆకుల నాగయ్య, సైదులు తదితరులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా బోనాలు.సమర్పించిన -హిరేకర్ నాగరాజు



**భువనగిరి,ఆగస్ట్ 2(ప్రజాజ్యోతి):** భువనగిరి పట్టణంలో శ్రీ ఉప్పలమ్మ పండుగ సందర్భంగా, ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హెరేకర్ శ్రీను ఆధ్వర్యంలో అమ్మవారికి బోనం సమర్పించి,పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి లో భాగమని అన్నారు. అలాగే అమ్మవారి అశీస్సులు భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కౌన్సిలర్లు భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## కాళికామాతకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు



**నకిరేకల్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** నకిరేకల్ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో కొలువుదీరిన శ్రీ శ్రీ స్వయంభు కాళికామాత ఆలయంలో నిర్వహిస్తున్న 14వ ఆషాఢ వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ఆలయంలో సంప్రదాయ పద్ధతుల్లో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించడం ద్వారా భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు ఆషాఢ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోల్ మైసమ్మ దేవాలయంలో వైభవంగా బోనాల మహోత్సవం

**- పోటెత్తిన భక్తజనం ప్రత్యేక పూజలు- అమ్మవారికి ఘనంగా ప్రభుత్వ బోనం' సమర్పణ**

**- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**





**చౌటుప్పల్,ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి ) :**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో 21వ వార్షిక బోనాల మహోత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో చండీ హోమం నిర్వహించి, అనంతరం శ్రీ ఆందోల్ మైసమ్మ, ఉప్పలమ్మ, ఎల్లమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో గ్రామసేవ, రథోత్సవం వైభవంగా చేపట్టారు. దేవస్థానం చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి (ఈవో) సల్వాది మోహన్ బాబు అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా ‘ ప్రభుత్వం తరపున బోనం’ సమర్పించి నైవేద్యం అందజేశారు. ఆలయం రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో పాటు ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా మహిళా భక్తులు తలపై బోనాలు ఎత్తుకుని, మంగళవాయిద్యాలు, డప్పుచప్పుళ్ల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తుగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కొమిరిశెట్టి విజయ్ కుమార్ - శిరీష దంపతుల సౌజన్యంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో అమ్మవారి వేషధారణలతో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు ఈడుదుల బాబు, బేతాళ నరసింహ, సిద్దిపేట ఆనందరెడ్డి, వెంకిర్యాల శివ, బాలగోని శ్రీకాంత్ గౌడ్, బొంతల యువరాజ్, మన్నే మహేందర్ రెడ్డి, దౌడీ రాజేష్ పన్నాల, మహేందర్ రెడ్డి, ధేప రాజీవ, పంతంగి రమేష్, జొన్నగంటి దాసు, చిట్టెంపల్లి సబిత, వల్లూరి శివప్రసాద్ శర్మలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్కూటీని ఢీకొట్టిన కంటైనర్... భార్య మృతి, భర్త కు తీవ్ర గాయాలు

**బంధువులు, గ్రామస్తుల ఆందోళన - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**







**మిర్యాలగూడ, ఆగస్టు 02,( ప్రజాజ్యోతి ):**
మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర నగర్ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న భార్యాభర్తలను కంటైనర్ వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో భార్య అక్కడికక్కడే మృతిచెందగా వర్గ ఆసుపత్రి పాలైన సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు వాటర్ ట్యాంక్ తండాకు చెందిన ధనావత్ సేవ్యా, తన భార్య ధనావత్ కమల (40)తో కలిసి స్కూటీపై మిర్యాలగూడ వైపు వచ్చే క్రమంలో రవీంద్ర నగర్ బైపాస్ వద్ద అద్దంకి - నార్కట్పల్లి రహదారిదాటుతుండగా నల్గొండ నుండి వాడపల్లి వైపు వెళ్తున్న కంటైనర్ వాహనం అతి వేగంగా స్కూటీ వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటీ వెనకవైపు కూర్చున్న కమల మృతదేహం తీవ్ర గాయాలతో చిద్ర మైపోయి అక్కడికక్కడే మృతిచెందగా, సేవ్యా తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగినప్పటికీ కంటైనర్ వాహనం డ్రైవర్ ఆపకుండా పరారయ్యాడు. గమనించిన స్థానికులు సేవ్యా ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ సోమనర్సయ్య తెలిపారు. బంధువుల ఆందోళన :- రోడ్డు ప్రమాదం పై సమాచారం అందుకున్న మృతురాలి బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జంక్షన్ల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతూ అనేకమంది మృత్యువాత పడుతున్నారని, ఫ్లైఓవర్లు నిర్మిస్తామంటున్న ప్రజాప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో ప్రమాదాలు రోజు రోజుకి ఎక్కువ అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లైఓవర్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని, మృతురాల కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి, ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పరామర్శ :- ప్రమాదం పై సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.



# నిబంధనలకు విరుద్ధంగా జోరుగా ఎర్రమట్టి దందా

**-అధికారులకు ముడుపులు సహజ సంపదకు తూట్లు**

**-నాయకుల అండదండలతో యథేచ్ఛగా రవాణా అన్ని స్థానికుల ఆరోపణ**

**-మండల అధికారాలకు మామూళ్లు ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి**



**పాలకవీడు, ఆగష్టు 2(ప్రజా జ్యోతి ):**
పాలకీడు మండలంలోని పాలకీడు రెవిన్యూ గ్రామ శివారులో యల్లాపురం రోడ్ లో ఉన్న సూర్య రైస్ మిల్లు కి ఎర్ర మట్టినీ కొంత మంది అక్రమార్కులు అక్రమార్జన ధ్యేయంగా అనుమతులు లేకుండా ట్రాక్టర్ లతో, అధికారుల అండతో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా మట్టిని తోలుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రదేశాలను బట్టి భూములకు డిమాండ్ ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది. ఇండ్ల నిర్మాణానికి రియల్ ఎస్టేట్ భూములు చదును చేయడానికి మట్టికి డిమాండ్ పెరిగింది. దింతో ప్రభుత్వభూములు ఖాళీ స్థలాలపై మట్టి మాఫియా కన్నుపడింది. పాలకీడు దగ్గరగా ఉన్న ఎర్ర మట్టి గుట్టలను కరగదిస్తున్నారు.ప్రతి రోజు కొన్ని వందల ట్రాక్టర్ లు మోరాన్ని రాత్రి పగలు అనే తేడా లేకుండ తరలిస్తున్నారు ప్రభుత్వ రెవిన్యూ శాఖ అనుమతి లేకుండానే మట్టిని తరలిస్తున్నారు. మట్టి మాఫియా తోడేస్తున్న అధికార యంత్రంగం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. దందా అంత అధికారుల కనుసన్నలో జరుగుతుందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.**ప్రభుత్వ ఆదాయానికి గండి.**:అధికారుల అలసత్వంతో ప్రభుత్వ, భూముల్లో మట్టి మాఫియా దర్జాగా పెట్రోగిపోతున్నారు.ఎర్ర మట్టిని తరలిస్తూ కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.మట్టి తవ్వేందుకు రెవిన్యూ శాఖ అనుమతి తప్పనిసరి,మట్టిని తరలించాలంటే మైనింగ్ కార్పొరేషన్ అనుమతులు కూడా తీసుకోవాలి గ్రామ పంచాయతీ అనుమతులతో మట్టి తరలించాల్సి ఉంటుంది .మట్టి తరలింపునకు శాఖల అనుమతులు ఇస్తారు. ఇవేమి లేకుండా ప్రభుత్వ ఆదాయాన్ని గండికోడుతూ రెవిన్యూ అధికారులకు మామూళ్లు ముట్టచెబుతున్నారనే విమర్శలు ఉన్నాయి. మట్టి తరలించే క్రమంలో అడ్డుకోవాలని చూస్తే వారిపై దాడులకు కూడా వెనకాడరనేది స్థానికుల ఆరోపణ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.**చరవానికి స్పందించని మండల పోలీస్ అధికారి** :ఎర్ర మట్టి టోలకం విషయంలో చరవాణి ద్వారా సమాచారం అందించిన పాత్రికేయుల వివరాలు సదరు గూట్టేదారులకు అందించిన అధికారులు, , ఈ విషయం గురించి సదరు గుత్తెడారు. స్థానిక పాత్రికేయులను ప్రశ్నించిన వైఖరి. మండల అధికారులపై పై పలు రకాల అనుమానాలు వ్యక్తపరుస్తున్న స్థానిక ప్రజలు, అధికారులను ప్రశ్నించిన విషయం గూట్టేదారులకు ఎవరు లీక్ చేశారు అధికారులనా? మరీ గుత్తెదారులకు ఎలా తెలిసింది.
**ప్రవేటు వ్యక్తుల ను ఫీల్డ్ పై పంపినట్లుగా తెలిపిన తాశీల్దార్** :మట్టి మాఫియా గురించి స్థానిక తాశీల్దారికి చరవాణి ద్వారా సమాచారం అందించిన పాత్రికేయులకు ప్రవేటు వ్యక్తులను ఫీల్డ్ మీదకు పంపకున్న పంపినట్లుగా తెలిపిన తాశీల్దార్, ఈ విషయాలను పరిశీలించిన పిదప అధికారులు మట్టి మాఫియా ను తమ అదీనంలో కొనసాగిస్తున్నట్లుగా మండల ప్రజలకు అనుకొంటున్నారు.

## నకిరేకల్‌లో వైభవంగా శ్రీ స్వయంభు కాళికామాత బోనాలు



**నకిరేకల్ ఆగస్టు 2 ప్రజాజ్యోతి :**
నకిరేకల్ పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీలో 14వ ఆషాఢ శ్రీ స్వయంభు కాళికామాత బోనాల ఉత్సవాలు గత మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గర్రె మురళి మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా శ్రీ స్వయంభు కాళికామాత బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఆదివారం మొదటి బోనాన్ని కాలనీవాసి ఫోరండ్ల శివ కుటుంబం నుంచి సమర్పించగా, అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించుకోవచ్చని తెలిపారు.మొదటి బోనం సమర్పించిన పోరండ్ల వెంకటయ్య మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో తమ కుటుంబం నుంచి వరుసగా నాలుగోవ సంవత్సరం మొదటి బోనం సమర్పించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని, ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నీట్ విద్యార్థుల సమరశీల
# పోరాటానికి విప్లవ జేజేలు
### అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య

నీట్ పరీక్ష లీక్ కు కేంద్ర విద్యా శాఖ మంత్రి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద వీరోచిత పోరాటం చేసి తమ డిమాండ్ ను సాధించుకున్న విద్యార్థి లోకానికి విప్లవ జేజలు తెలియజేస్తున్నామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పి.వేణు, ఉదయగిరి లు అన్నారు. స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ......
20 లక్షల మంది విద్యార్థులకు పైగా రాసిన నీటి పరీక్ష లీకైన సందర్భంగా దేశవ్యాప్తంగా 24 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, పరీక్షలు నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల విద్యార్థుల చావుకు కారణం అవుతుందని, ఈ పరీక్షల నిర్వహణ లోపానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని వహించాలని వారు అన్నారు. జాతీయస్థాయిలో నీట్ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థులకు అసౌకర్యవంతంగా ఉంటుందని, ఈ పరీక్షకు కేంద్ర ప్రభుత్వం జవాబుదారుతనంగా ఉండకుండా విద్యార్థులు నీట్ ఆందోళన చేస్తుంటే వారిపై విచక్షణ రహితంగా లాటిఛార్జ్ చేసి బాష్ప వాయువు ప్రయోగించడం దుర్మార్గమని వారు అన్నారు. నీట్ పరీక్షను జాతీయ స్థాయిలో కాకుండా రాష్ట్ర పరిధిలో నిర్వహించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడితే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని వారు తెలిపారు. పోరాటాల ద్వారానే ఏదైనా సాధించుకుంటామని అందుకు నీట్ విద్యార్థులు చేసిన పోరాటమే ఉదాహరణ అని వారు అన్నారు. విద్యను వ్యాపారం చేస్తూ, పేద విద్యార్థులకు చదువును దూరం చేయడం కోసమే ప్రభుత్వాలు తమ పాలసీలు తీసుకొస్తున్నారని వారు విమర్శించారు. భవిష్యత్తులో విద్యార్థులు వారి సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని వారు తెలిపారు. నీటి పరీక్ష లీక్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నామని వారు అన్నారు.

## శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయంలో ఆషాఢ మాస గోరింటకు సందడి



**బయ్యారం,,ఆగస్టు 2. ప్రజాజ్యోతి**
ఆషాఢ మాసంలో మహిళలు బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయంలో మహిళా భక్తులు గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలతో ఊరంతా గోరింట సందడి నెలకొంటుంది.మహిళల జీవితాలతో ముడిపడి ఉన్న గోరింటాకుకు ఎన్నో ప్రత్యేకతలున్నాయని,అతివల చేతుల అందాన్ని మరింత పెంచడంతో పాటు ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టడంలో గోరింటాకు ముందుంటుందని భక్తులు తెలిపారు.అందుకే మహిళలందరూ ఆషాఢ మాసంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు.కులమతా లకతీతంగా అన్ని వేడుకల్లో మగువల ముంజేతులను ముద్దాడే గోరింటాకును ప్రకృతి ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తారు.వర్షాకాలం ప్రారంభం కావడంతో గోరింట చెట్లు కొత్త చిగుళ్లు తొడుక్కుని కళకళలాడుతుంటాయి.ఇటీవల ఆషాఢమాసం ప్రారంభమైన నేపథ్యంలో, ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం ప్రతీ ఇంటా గోరింట సందడి నెలకొంది.జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి.అలా తరచూ వర్షంలో తడవాల్సి రావడం, పొలం పనులు చేసుకోవడం,ఏర్లు దాటాల్సి రావడంతో కాళ్లు,చేతులు నీటిలో నానుతుంటాయి.ఈ సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ సమస్యలను అడ్డుకుంటుంది.ఈ మార్పు వల్ల శరీరంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.గోరింటాకుకు ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది.